నూరేళ్ళ తెలుగు కథకు

నవ్య నీరాజనం-49



అలా చిత్రకారుడుగా బాలి నాలుగు దశాబ్దాలుగా బొమ్మలూ, కార్టూన్లు, యానిమేషన్లు, డిజైన్లు... ఇలా గీతామృతాన్ని పంచిపెడుతూనే ఉన్నారు.

“ఇది రచయితల వేదిక కదా... ఇక్కడ నన్నెందుకు కూర్చోబెడు తున్నట్టూ?” అని బాలికి సందేహం వచ్చింది.

బాలిలాగే చాలామంది పాఠకులకూ సందేహం వచ్చే ఉంటుంది.

బాలి కేవలం రేఖా విన్యాసాల దగ్గరే ఆగిపోలేదు. కథలు రాశారు. ఇంకా చెప్పాలంటే ఆయన బొమ్మల బాలిగా అవతరించడానికి ఆయన రాసిన 'అమ్మే కావాలి' నవలికే కారణం. బాలిలోని రచయితా చిత్రకారుడూ చెట్టపట్టాలు వేసుకుని బయల్దేరినప్పుడు చిత్రకారుడి మెడలోనే వరమాల పడినా, బాలి గుండెగూట్లో రచయిత బతికే ఉన్నాడు. బొమ్మలు గీయడాన్ని సంపూర్ణ వృత్తిగా స్వీకరించిన తరువాత అందులో భాగంగా బాలి

# గు'బాలి'స్తున్న కథాచిత్రాలు

**1967** దరిమిలా....

ఆంధ్రజ్యోతి వారపత్రిక పెట్టిన కొత్తల్లో ఎం.శంకర్రావు, అనకాపల్లి (ఆ తర్వాత చోడవరం) పేరుతో అందమైన రేఖా చిత్రాలు వచ్చేవి. ఆ తర్వాత శంకర్రావు వేసిన బొమ్మలతోనే ఆయన రాసిన 'అమ్మే కావాలి' అనే చిన్న పిల్లల నవలిక కూడా ఆంధ్రజ్యోతి వారపత్రికలోనే వచ్చింది. దాంతో పాటు అప్పుడు ఆంధ్రజ్యోతి వీక్లీని చూస్తున్న పురాణం సుబ్రహ్మణ్య శర్మ గారి నుంచి శంకర్రావుకి కబురూ వచ్చింది. శంకర్రావు విజయవాడ వెళ్ళారు. శర్మగారిని కలిశారు. “చోడవరంలో నీ ఉద్యోగం చేసుకొంటూనే మా వీక్లీలో కథలకీ, సీరియల్స్‌కి బొమ్మలేస్తావా?” అని శర్మగారు అడిగారు. కొలతలు చెప్పారు. ఇండియన్ ఇంకూ, డ్రాయింగు షీట్లు గట్రా పంపారు. వాటిన్నిటితోపాటు “ఇక ముందు నుంచి నీ పేరు బాలి” అని శంకర్రావుకి కుంచె పేరు కూడా పెట్టేశారు.

కొన్ని వేలకథలూ, నవలలు గట్రా చదవాల్సి వచ్చింది. వాటిని బాలి మనసులోని కథకుడు చదివాడు. 'ఏది బాగుంది... ఏది బాగులేదు' అనే చర్చను తనకు మాత్రమే పరిమితం చేసుకుని, బాగున్న వాటిలోని శైలినీ, శిల్పాన్ని కథకుడిగా ఆస్వాదిస్తూ, కథలోని ఏ సన్నివేశానికి బొమ్మ వేస్తే బాగుంటుందో తనలోని చిత్రకారుడికి సూచిస్తూ వచ్చాడు. ఆ విధంగా వేలకొద్దీ రచనలు చదివిన అను


భవం బాలిలోని కథకుణ్ణి రాటుదేల్చింది. అది కథల రూపంలో పుంఖాను పుంఖాలుగా వెలుగు చూడకపోయినా, కథలకు వేసిన చిత్రాల రూపంలో వ్యక్తమవుతూ వచ్చింది.

ఘంటసాల ప్లేబ్యాక్ పాడితే తెరమీద నటించే వారి పని యాభై శాతం సులభమై పోతుందని ఏయన్నార్ లాంటి నటులు చాలాసార్లు ప్రశంసించారు. కారణం ఘంటసాల తన గొంతుతో నటించడమేనని వారి విశ్లేషణ. బాలి విషయంలో ఈ ఉదాహరణని మరో వైపు నుంచి అన్వయించుకుంటే రచయితల రాతల్ని బాలి గీతలు ఎలివేట్ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి.

ఈ నేపథ్యంలో తనకి రాయాలనిపించినప్పుడు రాయదగ్గ వస్తువు కనిపించినప్పుడు బాలి కథకుడిగా తన వంతు కాంట్రిబ్యూషన్‌ని అందించారు.

చిన్నప్పుడు అనకాపల్లిలో మేనమామగారి ఇంట్లో చదువుకుంటున్నప్పుడు కథలూ, కవిత్వం లాంటివి రాయాలన్న ఉత్సాహం బాలిలో మొలకెత్తక పోలేదు. కానీ అది మొగ్గలోనే రాలిపోడానికి చిన్న సంఘటన కారణమంటారు బాలి.

ఆ రోజుల్లో బాలి వాళ్ళ ఇంటి ఎదురుగా ఓ కుర్రాడు కృష్ణశాస్త్రిగారి లెవెల్లో కవిత్వం రాసెయ్యాలని ఊహాప్రేయసిని ఇతివృత్తంగా చేసుకుని రోజుకో పోయెం రాసేవాట్ట. అది బాలికి చూపించి ఎలాఉందని అడిగేవాట్ట. బాలికి కూడా ఏదో ఒకటి రాయాలని ఒకటే ఉత్సాహం! కానీ మేనమామ గారికి కథలూ, కవిత్వం అంటూ కుర్రాళ్లు టైమ్‌వేస్ట్ చెయ్యడం గిట్టేది కాదు. అప్పటికే బడిలో వర్ధమాన చిత్రకారుడిగా మెరుపులు మెరిపిస్తున్న బాలి ఇంట్లోవాళ్లకి తెలీకుండా డాబాఎక్కి, ఎవరికీ కనిపించకుండా ఓ మూల నక్కి, బొమ్మలు గీసేవారట! అలాంటి రోజుల్లో వాళ్ళ ఎదురింటి అబ్బాయి ఊహాప్రేయసి మీద రాసిన కవిత విశాఖపట్నం నుంచి వెలువడే ఓ పత్రికలో అచ్చయింది. దాంతో ఆ కుర్ర కవి ఏనుగెక్కినంత సంబరపడి వీధిలో అడిగినవాళ్ళకీ, అడగని వాళ్ళకీ తన ప్రేమ కవితని చూపించాడు. అందులోని వర్ణనలూ గట్రా చూసి కొందరు పెద్దలు తమ అమ్మాయిల మీద రాసిన కవిత్వంగా అపార్థం చేసుకుని కుర్ర కవికి దేహశుద్ధి చేశారట.


కూతురు, కొడుకుతో...

దెబ్బలు కుర్ర కవికి తగిలినా భయం మాత్రం బాలిని పట్టుకొంది. ''కథలూ, కవిత్వాలు, వద్దు బాబూ'' అని సంకల్పం చెప్పుకుని బొమ్మలకే పరిమితం అయిపోయారట.

ఉద్యోగం సంపాదించి, తన కాళ్ళ మీద తాను నిలబడ్డాక చోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఓ ఎలుగుబంటి పిల్ల సంఘటన చూసిన తరువాత బాలి లోని రచయిత బయటపడ్డాడు. 'అమ్మేకావాలి' చిన్నపిల్లల నవలికతో కథా రచయితగా శ్రీకారం చుట్టిన బాలిని, పురాణం సుబ్రహ్మణ్య శర్మ పూర్తి స్థాయి ఆర్టిస్టుగా మార్చేయడం మనకి తెలిసిన కథే!

## నచ్చినవి

| | |
|---|---|
| 1. నటుడు – తెలుగు | : ఎస్.వి.రంగారావు |
| హిందీ | : బలరాజ్ సాహ్నీ |
| 2. గాయని | : జిక్కీ |
| 3. పాట | : ''కళ్లు తెరచి కనరా'' (రాజుపేద) వరుసలోగాని, సాహిత్యంలో గానీ అంత మంచి పాట మళ్ళారాలేదు. ఆ పాటను ఎవ్వరూ పాడటం చూడలేదు. |
| 4. గజల్స్ | : బేగం అక్తర్ |
| 5. కథలు | : చాలా ఉన్నాయి. కొన్నివేలు చదివాను. |
| 6. ప్రోత్సహించినవారు | : ఆంధ్రజ్యోతి – పురాణం, నండూరి |
| 7. ఈ రంగంలోకి తీసుకు వచ్చిన వారు | : ఈనాడు రామోజీరావు |
| 8. ఇష్టమైన వాదం | : మానవతా వాదం |
| 9. చిత్రకారులు | : అందరూ ఇష్టమే. ఒక్కొక్కరిలో ఒక్కో గొప్పదనం ఉంది |
| 10. టీవీలో చూసేవి | : వార్తలు, యాడ్స్, (సినిమాలు, సీరియల్స్ చూడనుగాక చూడను) |

విశాఖపట్నంలో ఉద్యోగం చేస్తూ, పార్ట్‌టైమర్‌గా 'ఈనాడు'లో బొమ్మలు వేస్తున్న రోజుల్లో బాలి 'విశాఖ సాహితి'లో సభ్యుడిగా చేరారు. సాహితీ సమావేశాల్లో పాల్గొంటూ స్థానిక రచయితలు చదివిన కథల్ని విన్నారు. ఆ ఉత్సాహంతో 'రేవు దాటిన ఓడ' అనే కథను రాశారు. అది విశాఖ సాహితి కథల సంపుటిలో వెలువడింది. బాలికి కథకుడిగా గుర్తింపు తెచ్చింది.

ప్రభుత్వ ఉద్యోగాన్ని విడిచిపెట్టి 'ఈనాడు' 'ఆంధ్రజ్యోతి' లాంటి పత్రికా సంస్థల్లో పూర్తిస్థాయి చిత్రకారుడిగా ఉద్యోగం చేసిన రోజుల్లో బాలిలో కథ రాయాలన్న ఉత్సాహం ఉన్నా విపరీతమైన పని ఒత్తిడి వల్ల బొమ్మల బాలిగానే జీవితాన్ని కొనసాగించారు.

జీవితంలో కీలకమైన దశల్ని దాటి, అపారమైన లోకానుభవాన్ని సంపాదించిన తరువాత బాలిలోని కథకుడు మళ్ళీ గుండె తలుపులు తెరిచాడు. వ్యక్తిత్వ చిత్రణ ప్రధాన అంశంగా తీసుకొని మంచి కథలు రాయాలన్న ఉత్సాహం బాలిలో ఇప్పుడు తొణికిసలాడుతోంది. తాను చూసిన తనకు తెలిసిన జీవితాన్ని కథలుగా రాస్తున్నారు బాలి. 'ఎలా బతుకుతావురా!', 'తిండి గోల', 'అద్దం', 'సైకిల్', 'అమ్మన్న సిస్టర్స్' లాంటి కథలు బొమ్మల బాలిలోని రచయితను పాఠకుల ముందు నిలబెడుతున్నాయి.

పరిసరాల్నీ, వ్యక్తుల్ని చిత్రకారుడిగా పరిశీలిస్తూనే రచయితగా అధ్యయనం చేసే సామర్థ్యం బాలిలో ఉంది. అది ఆయన కథల్లోని వర్ణనల్లోని, పాత్రల కోసం వాడే భాషలో స్పష్టంగా కనిపిస్తుంది. గీతలోని నిడివినీ, మందాన్ని ఒడిసిపట్టిన బాలి అదే వైవిధ్యాన్ని అక్షరాల్లో సైతం ప్రదర్శించాలని, మరిన్ని మంచి కథలు అందించాలని ఆశిద్దాం.


– శ్రీవత్స

నాకు నచ్చిన నా కథ

# సూరిబాబుగారు

—బాలి

శనో భవ చక్షసా శంనో అహ్నోశంభాను నాశం దేహి మశం ధృణే!
యథా శమధ్వంఛ మ సద్ దురేణేతత్ సూర్యద్రవిణం హిచిత్రమ్!!
''సూర్యభగవానుడా! నీ వెలుతురు చేత, వేడిమిచేత శీతాకాలంలో మమ్మల్ని రక్షించు - మమ్ము ఆశీర్వదించు, ఇంటిలోనూ ఇంటి బయటా మమ్ము రక్షించు. అనేక సంపదలను ప్రసాదించు-'' అంటున్న ఋగ్వేదంలోని సూర్యసూక్తం గుర్తొస్తోంది. ఈరోజు మకర సంక్రమణం, సూర్యుని గమనం మారే రోజు. ఇక చలి తగ్గిపోతుంది. మరియు పెద్ద పండుగ, పెద్దల పండగ-



బియ్యం, పప్పులు, నెయ్యి, పాలు, శాకపాకాలతో పాత్తర్లు సిద్ధం చేసి, మా పెద్దలను ఆవహింపచేస్తూ, మా ఇంటి పురోహితునికి దానం ఇవ్వడం ఆనవాయితీగా వస్తున్న రోజు-

చలికి తట్టుకోలేక వేడినీటిలో స్నానం చేసి, పట్టుబట్టలు కట్టుకొని సిద్ధంగా ఉన్నాను. పౌరహిత్యుడు సూరిబాబుగారు రావడమే ఆలస్యం. ఇప్పటి దాకా పచ్చి మంచినీరయినా ముట్టలేదేమో కడుపు

## నా స్వానుభవమే!



ఓ రకంగా చెప్పాలంటే ఇది నా స్వానుభవం. మేన మామ పెంపకంలో ఆంక్షల మధ్య సాగిన బాల్యం... బొమ్మలు గీస్తూ అణాపరకా సంపాద నలో చాటుగా అభిరుచుల్ని తీర్చు కునే తాపత్రయం... సొంత కాళ్ళ మీద నిలబడాలన్న తపన... ఈ నేప థ్యంలో తొలిసారిగా దొరికిన ఉద్యోగం.... నవ్వుల పాలైన అమా యకత్వం – ఇవన్నీ కలబోసి నేను రాసుకున్న, నాకిష్టమైన కథ ఇది.

**–బాలి**

**సెల్: 9849963082**

ఆకలితో కరకరలాడు తోంది. అయితే ఇంతవరకూ సూరి బాబుగారి జాడలేదు. కనుచూపు మేరలో వారి సైకిలు కానరావడం లేదు. నాలుగైదుసార్లు డాబా ఎక్కి ఎదురు చూశాను. ఈ ఎక్కడం దిగడం వల్ల నీరసం మరికొంత.

కాలం గడుస్తోంది – ఉన్నట్టుండి వీధిలో చిన్న అల జడి.

"సూరిబాబుగారు వచ్చారు – సూరిబాబుగారు వచ్చారు" ఎవరో అంటున్నారు.

"పుణ్యకాలం రావాలికదమ్మా" ఇది ఆయన సమా ధానం.

నా ప్రాణం లేచివచ్చింది ఆ గొంతు విని.

"అమ్మయ్య పుణ్యకాలం వచ్చిందన్నమాట!" ఇక దానాల తంతు మొదలవుతుంది. వస్తూనే చేతిలోని చిన్న సంచీని కుర్చీలో పడేసి నూతి పళ్లెం మీదకు వెళ్లారు సూరిబాబుగారు. ఆయన వెంట నేను. చెంబులో నీళ్ళు తీసుకొని ఆయన పాదాలు కడగడానికి ముందుకి వంగాను.

"అభ్యాగతిహీ... స్వయం విష్ణువూ...." ఇక వీరు విష్ణువుతో సమానం – మా దానాలూ స్వీకరించీ, మాకు హితవచనాలు వినిపించీ తద్వారా మేము దానం చేసిన ఈ పదార్థాలు, మా పితృదేవతలకు చెందేటట్టు అనుసంధానం చేస్తారు. అనగా మా పెద్దలు భోజన సంతృప్తులయి మమ్ములను దీవిస్తారు.

ఎంత గొప్ప విషయం.

అయితే ప్రస్తుతం నాకే ఆకలిగా ఉంది. గుక్కెడు నీళ్లయినా తాగనివ్వని మా అమ్మ గొప్ప స్ట్రిక్ట్. ఫలితం ఉండదని సెంటిమెంట్‌లో పడేస్తుంది. ఈ తతంగం పూర్తయితే తిండికోసం, వంటింటిలోకి చేరిపోదామని నా తహ తహ.

సూరిబాబుగారి పాదాలు కడగడానికి మళ్లీ వంగాను – ఏదో అను మానం. దిక్కులు చూస్తున్నాను. మా విష్ణుమూర్తుల వారు కాళ్లకు చెప్పులు వాడరు. కాబట్టి ఆయన కుడిపాదం కింద ఏదో పెంట తొక్కిన అనుమానం – అనుమానేమిటి, నిజమే! ఈగలు వాలుతున్నాయి. ఈ మహావిష్ణువు రోడ్డు మీద ఏదో పెంటే తొక్కుకు వచ్చారు – వావ్! మనసులో అనుకుంటూ తల పైకెత్తి చూశాను. ఆయన ఈ లోకంలో లేరు. అరమోడ్పుకన్నులతో, ఆకాశంలోకి చూస్తున్నారు. ఆకాశంలో నుండి దిగుతున్న మా పెద్దలనే చూస్తున్నారో, లేక ఎగురుతున్న గెద్దల్నీ కాకుల్నీ చూస్తున్నారో....

సూరిబాబుగారు ఆరడుగుల మనిషి, సన్నగా, రివటలా ఉంటారు. పలుచగా, పొడవుగా ఉండే పాదాలు, సుకుమారంగా పంచె అంచులు పట్టు కొని నిలబడ్డాడు. పైన భుజం మీద కప్పుకున్న ఉత్తరీయం, ఆ పంచె నిండా ఈ ఉత్తరీయం నిండా కుంకుమ, పసుపు, ముక్కుపొడి మరకలు, ఇంకా ఏవేవో.... పంచె పట్టుకున్న చేతిలో గంటల పంచాంగంతో పాటు, మరేదో పుస్తకముంది. భుజాన్నవేలాడుతూ, ఉత్తరీయం కింద కనిపిస్తోన్న మురికి జందెపు పోగూ, ఎత్తయినదీ, ముఖానికి సరిపడా నాసికా, వత్తయిన కను బొమలు, లోతయిన కళ్లు. కనుబొమల మధ్య రవ్వంత కుంకుమ విభూతి రేఖలు, వెనుక పిలకముడి, దాన్లో మారేడు దళం – వారం అనీ, వర్జం అనో మాసిన తెలుపూ నలుపూ కలనేత గడ్డం.

మా అమ్మ వంటింటి కిటికీలోంచి వేలుఎత్తి "ఏమిటాలస్యం?" అంటూ అడుగుతోంది.

నా ముఖం విసుగ్గా మారిపోయింది.

ఈ జరిగిన విషయం ఆయనకు ఎలా చెప్పడం!

చేతిలోని చెంబు వంకా, ఆయన కాలి వంకా మార్చిమార్చి చూసి ఇక లాభం లేదనుకొని – "సూరిబాబు గారూ?" అన్నాను మెల్లిగా.

ఆయన ఈ లోకంలోకి వచ్చారు. విషయమంతా చెప్పి, ముందు మీరు మీ పాదాలు శుభ్రం చేసుకుంటే తరువాత పని నేను చేస్తానని చెప్పాను.

రెండు కాళ్లూ పరీక్షగా చూసుకొని "అయ్యో!" అంటూ కాళ్ళు శుభ్రం చేసుకున్నారు.

తరువాత పని నేను చేసి ఆయనలో విష్ణువును ప్రతి ష్ఠించాను. కార్యక్రమం యధావిధిగా జరిగిపోయింది. ధర్భాసనంపై కూచున్న నా చేతిలో ఉద్ధరిణతో నీళ్ళు పోస్తూ "ఓం ఆచమానం స్వాహా" అంటూ మంత్రాలు మొదలుపెట్టారు.

సూరిబాబుగార్ని చూస్తూంటే నాకు భక్తిగా, సంతో షంగా ఉంటుంది. నాకు ఆ మాత్రం ఈ మాత్రం జ్ఞానం వచ్చిన దగ్గర్నుండీ గమనిస్తు న్నాను, ఆయనలోని సౌమ్యత అటువంటిది. చాలా నిదానంగా, స్పష్టంగా ఉంటాడు. స్త్రీలను ఎలా ఉన్నారమ్మా! అని పలకరించ డంలోని మర్యాద, వీడెం చదువుకున్నాడూ? అని మమ్మల్ని ప్రశ్నించడం చాలా ఆనందంగా, సన్నిహి తంగా ఉంటుంది. చక్కని పలువరస, పెదాలు దాటని చిరునవ్వూ చిత్తశుద్ధిగా మమ్మల్ని దీవిస్తున్నట్టే ఉంటుంది.

నాకు ఆయనలో పాండవుల్లో ప్రథముడయిన ధర్మరాజుల వారు కనిపి స్తారు. ఇలాగే సన్నగా పొడవుగా, వినమ్రంగా ఉంటూ సరదాగా జూదాలూ గట్రా ఆడి, కొంపలు మునిగి రాజ్యాన్ని పోగొట్టుకున్న తరువాత కూడా పెద్ద వాడిగా పెద్దరికం నిలబెట్టుకొంటూ, చేసిన కోతి పనులను కర్మ సిద్ధాంతం పైకి నెడుతూ అరణ్యవాసం పోవడం, అక్కడికి పోయిన తరువాత కూడా తమ్ముళ్ల గౌరవం పొందడం – ఏది ఏమైనా ఈ సూరిబాబుగారికీ, ధర్మరాజు వారికీ ఏదో లింక్ ఉంది.

అసలు విషయానికొస్తే–

సూరిబాబుగార్కి ఈ వూళ్లో మూడు ప్రాంతాల్లో మూడిళ్లున్నాయి. పెద్ద పెద్దఇళ్లు – ప్రతీ మూడేళ్లకోమారు తన ఇళ్లలో తనే మారుతుంటాడు. మారే ముందు తాను పౌరోహిత్యం నెరపే వారందరికీ ఏ ఇంట్లో ఉంటున్నదీ చెప్తాడు. అందువల్ల వారికి ఏ ఇబ్బందీ ఉండదు. ఇక ఇంటి నిండా వేరుశెన క్కాయల్లా సంతానం. మొత్తం తొమ్మండుగురూ. ఇందులో చనిపోయిన వారు ఇంకొందరూ. అవన్నీ లెఖ్ఖవేస్తే పన్నెండు అంకెదాటు తుంది. బతికి ఉన్న తొమ్మండుగురిలో పెద్దవాడు పావనమూర్తి. వాడి తరువాత జగ దాంబ. అప్పటికి కుటుంబ నియంత్రణలాంటివి జోరందు కోలేకపోయినా మధ్యలో విరామం ఉంది. ఇక ఆ తరువాతందరూ మగపిల్లలే – మళ్లీ ఎక్కడో మరో అమ్మాయి, మీనాక్షి తల్లి.

సూరిబాబుగారి భార్యపేరు సుబ్బలక్ష్మి. అందరూ పిలిచేది సుబ్బమ్మ గారు. సూరిబాబుగారు సంక్షిప్తంగా సుబ్బూ అంటారు. సుబ్బలక్ష్మి, పొట్టిగా సుమారు లావుతో ఉంటుంది. ముక్కుకి అడ్డంగా అడ్డ బూస, మెడలో నల్లపూసలూ బంగారంతో అల్లిన పగడాల గొలుసూ, కాళ్లకి కడి యాలూ, ఎప్పుడూ మోకాళ్ల వరకూ కట్టినచీర, చంకలో ఓ పిల్లాడు – గొంతు జలుబు గొంతు. పిల్లలందరికీ జలుబు గొంతులే. పెద్ద బొట్టూ, చేతు లకు రంగు వెలసిన మట్టి గాజులూ–

సూరిబాబుగారు ఇంట్లో ఉన్నంతసేపూ ఆయనతో ఆ కబురూ ఈ కబురూ చెబుతూ ఆయనకు వెనకవెనక తిరుగుతూ కావలసిన వస్తువులు అందించడం ఆమెకు అలవాటు. అవసరమయితే జగదాంబ చేత చేయి స్తుంది. పావనమూర్తి హైస్కూల్లో ఏదో కొద్దిగా చదివి, ఆ తరువాత స్మార్తం చేసి ఓ పదిళ్లలో పౌరోహితుడుగా స్థిరపడ్డాడు. అంతా తల్లి పోలికే. వయ సుకి తగ్గ బలంగా, ఆరోగ్యంగా, నల్లగా ఉంటాడు. ఇంట్లోని తమ్ముళ్లందరికీ

అతడంటే హడల్. పెద్ద చెల్లి జగదాంబ అంటే చాలా ప్రేమ. తల్లితో కన్న చెల్లితో కబుర్లాడ్డమంటే ఇష్టం.

తెల్లారి లేచిం తరువాత పూజగది శుభ్రం చెయ్యడం, గదిలో అన్నీ పూజకు అమర్చడం, అన్నకూ తండ్రికీ కావలసినవి అందించడం జగదాంబ చేస్తోంటే – ఇంతమందికి సరిపడా ఓ పెద్ద గుండిగుడు అన్నం వార్చి, ఓ పెద్ద గిన్నెతో పప్పు సిద్ధం చేసి, వంకాయ వేపుడో, దొండకాయ వేపుడో చేసి, ఆ పక్కనే నేతి డబ్బా పడేసి చంటి గుంటడినో, ఎడ పిల్లాడ్నో పక్కనేసుకుని, మురికెత్తి, ముక్కువాసన కొడుతున్న తలగడా, మాసి పూచలూడుతున్న చాపమీద, హాల్లో కిందపడి దొర్లడం – మిగిలిన పిల్లల మీద కేకలు వేస్తూ, అదుపులో పెడుతూ, వారు చేసే కొంటె పనులకు ఆనందిస్తూ మధ్య మధ్య ఓ పేజీ కథను వందరోజులు చదువుతూ తీరిక దొరకడం లేదు బాబూ – అంటూ తనలో తనే సర్ది చెప్పుకుంటుంది సుబ్బులు.

ఏ గదిలో చూసినా పిల్లలే! ఏడుపులూ; తన్నుకోవడాలూ, కేకలూ వాళ్లను అదుపులో పెట్టాలంటే పావనమూర్తి వస్తున్నాడని భయపెట్టి, లొంగ దీయడం ఆ ఇంట్లో నిత్యం జరిగేదే.

ఈ విషయాలేవీ పట్టవు సూరిబాబుకి. ఉతికి ఆరునెలలన్నా అయ్యిం టుంది తలుపు రెక్కమీది పట్టుగుడ్డ. దాన్ని నడుముకి చుట్టు కొని, దేవుని గదిలో తన ఇష్టదైవానికి అర్చన చేస్తూనో, జపం చేస్తూనో ఎన్ని గంటలన్నా ఉండిపోతాడు. ఇంకా ఏమన్నా కావలసి వస్తే కూతురు జగదాంబ ఉండనే ఉంది. అసలు ఆ మనిషి ఇంట్లో ఉన్నాడని పక్కింటి వాళ్లకైనా తెలీదు. గొంతు వినపడదు – మురికి గుడ్డలతో గానీ, కళ్లనీళ్లతో గానీ పిల్లలు కాళ్ళకు అడ్డంపడినా దాటి వెళతాడు గానీ తప్పని చెప్పడం – పక్కకి జరపడం – ఎందుకేడుస్తున్నావని అడగడం గానీ, అతని నైజం కాదు. పిల్లలు భగవం తుని వరాలు. వాళ్లే ఊరుకుంటారు. అంతటి ధర్మమూర్తి ఆయన.

ఓ రోజు హాల్లో వాలుకుర్చీలో కూర్చున్నాడు సూరిబాబు. అతని కుర్చీ వెనక్కిచేరి అతనిమెడ పట్టుకొని లాగుతూ ఒకడు, వళ్లో ఒకడూ కూచు న్నారు. వాళ్ల మాటలు వింటున్నాడు – మధ్యమధ్య ఏదో చెబుతూ జందెం పోగును రెండుచేతుల్లో లాగుతూ సరిచేసుకొంటున్నాడు. కింద చాపమీద చంటోడిని వేసుకొని ఆ కబురూ ఈ కబురూ చెబుతోంది సుబ్బలక్ష్మి. తలుపు రెక్కకి చేరబడి చిక్కుడుకాయలు వలుస్తోంది జగదాంబ.

''నానోయ్!'' అంటూ పెరట్లోంచి పరుగెత్తుకొంటే వచ్చాడు ఆయన ఐదవ సంతానం శంకరం.

ఏమిటన్నట్టు చూశాడు సూరిబాబుగారు.

''రేపు మంగళారం నాడు, గున్నయ్యశెట్టి గారు వేశారుగా – దేవీ యాత్రా స్పెషల్ అనీ – నేనూ రామచంద్రుడూ వెళ్ళిపోతున్నాం దాన్లో''.

''ఎప్పుడేశారా!'' సుబ్బలక్ష్మి ప్రశ్న.

''అదేలేవే! గున్నయ్యశెట్టిగారు అగపడి, యాత్రా స్పెషల్‌వేశాం – రెండొందల మంది యాత్రికులు పోగయ్యారు, కాశీ అలహాబాద్, ఋషి కేశ్ అన్నీ కలిపి ఇరవైరోజులు అని చెప్పారే''.

''పెద్దన్నకు చెప్పలేక పోయావా! వెళ్లేవాడు'' సూరిబాబుగారన్నారు.

''నేనూ, రామచంద్రుడూ వస్తామనీ, ఆ మాత్రం పిండప్రదానాలూ, తర్పణలూ చేయించగలమనీ మా పెద్దన్నకు జబ్బు చేసిందని చెప్పేశాను''.

''ఓరి వెధవా!'' జగదాంబ అంది నవ్వుతూ.

''ఎప్పుడూ పెద్దన్నేనా వెళ్లేది – నానోయ్ మరచిపోయాను. గున్నయ్య శెట్టి గారు అగపడితే కొంచెం దగ్గి, నీకూ, మా పావనమూర్తికీ ఈ మధ్య వంట్లో బాగోడం లేదనీ చెప్పు. మర్చిపోకు''.

''ఓహో! ఏం వేషాలురా నీవి'' జగదాంబ అంటూ ''సంచీలో గుడ్డలు కుక్కుకున్నావా!'' అంది.

సుబ్బలక్ష్మి ముఖం ఆనందంగా వెలిగిపోతోంది. అప్పుడే వారి స్వయం పోషకత్వమూ లౌక్యానికీ ఆనందిస్తూ.

''ఎల్లుండే ప్రయాణం – అన్నీ సర్దేసుకున్నాం. ఈసారి నూకయ్యశెట్టి గారూ వస్తున్నారు తెల్సా – గంగ ఒడ్డున బోల్డు దక్షిణలూ, సంభావనలూ దొరుకుతాయి.''

''ఒరేయ్ – వచ్చేప్పుడు నాకో పట్టుపావడా తెచ్చి పెట్రా!'' జగదాంబ అంది.

''ఆఁ– దొబ్బుదువుగానీ – మొన్న సిన్మాకెళతానే, ఓ ఐదు రూపాయ లివ్వ మంటే ఇచ్చావు కాదు గానీ''.

''తెస్తాడులేవే!'' జగదాంబకు చెప్పి, ''ఒరేయ్ శంకరం, పోయిన ట్రిప్‌లో వాడికీ నీకూ రెండు వేలన్నా వచ్చాయికదరా!'' అంది సుబ్బలక్ష్మి.

''అవును వచ్చాయి'' అన్నాడు రామచంద్రుడు చొక్కా కాలర్ నములుతూ.

''ఖర్చులేమన్నాయిరా! తిండీ, నిద్రావాళ్లే చూసుకుంటారు. చిల్లర ఖర్చులే మనవి.''

''నాన్నా విన్నావా! పోయినసారి బోల్డు బట్టలు – పంచెలు దొరికాయి. శంకరం ఏం చేశాడో తెల్సా! ఆ పంచెలు అవీ మొయ్యలేక కొన్ని మెట్ల మీదున్న వాళ్ళకి ఇచ్చేశాడు''.

''ఇవ్వరేమిటి మరి – మొయ్యొద్దూ!!''.

పిల్లల మాటలకు సూరిబాబుగారూ, సుబ్బలక్ష్మీ నవ్వుకున్నారు.

''జాగ్రత్త క్రతువులు చేయించండిరా'' అన్నారు ఆనందంగా చివరకు.

''నువ్వు చెప్పాలా ఏమిటి?'' అన్నాడు శంకరం ధీమాగా.

ఇలా యాత్రా స్పెషల్స్ అనీ, ఇంకెవరో తీసుకెళుతున్నారనో వెళ్ళడం, నాలుగు డబ్బులు, దానం ఇచ్చిన వస్తువులు, వస్త్రాలు తెచ్చుకోవడం ఆ ఇంటి మగపిల్లల్లో మామూలే! ఏ బండి కెళ్తున్నారో తిరిగి ఎన్నాళ్లకొస్తారో పత్తా ఉండదు.

ఇంత ఆనందంగా, హాయిగా ఉన్న ఆ కుటుంబాన్ని విధి వెక్కిరించింది.


ఈడు... జోడు... అందం... ఐశ్వర్యం
కళ్యాణం... కాకతీయ!

కాకతీయ మ్యారేజస్ ప్రై. లిమిటెడ్.
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్చిస్ వెనుక,
అమీర్‌పేట, హైదరాబాద్. 500 073.
ఫోన్స్: 040-23747777 , 9391999999



FREE online Registration &
Free search
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | |
|---|---|
| అమీర్‌పేట | నెల్లూరు |
| కూకట్‌పల్లి | తిరుపతి |
| దిల్‌సుఖ్‌నగర్ | కర్నూలు |
| విజయవాడ | (చెన్నయ్) టి.నగర్ |
| గుంటూరు | బెంగుళూర్ |
| తెనాలి | సేలం |
| విశాఖపట్నం | మధురై |
| రాజమండ్రి | వెల్లూరు |
| కాకినాడ | తిరుచి |
| ఖమ్మం | పాండిచ్చేరి |
| ఒంగోలు | ఈరోడ్ |
| | ఏలూరు |

చెన్నయ్ (అన్నానగర్), చెన్నయ్ (పోరూర్), (చెన్నయ్) తాంబరం, జయానగర్, కోయంబత్తూరు.

సుబ్బమ్మగారి ఆరోగ్యంలో ఏదో తేడా వచ్చింది. మూడు నెలల మంచం మీదే ఉండి – డాక్టర్ గారు ఇచ్చిన మందులు ఓ పక్క వేసుకుంటూ – సూరిబాబుగారు ధైర్యం చెబుతూ మంత్రించిన విభూతి ఆమె నుదట పెట్టినా, ఓ రోజు శాశ్వతంగా కన్ను మూసిందామె. సూరిబాబుగారు విధి బలీయానికి మూగగా రోదించారు. ఇంటినిండా పిల్లలు, పెద్దపిల్ల జగదాంబే ఇంటి పనులు చక్కపెట్టడం మొదలు పెట్టింది. అయితే ఇంట్లో ఓ పద్ధతికి అలవాటుపడిన పిల్లలకు తల్లి లేని లోటే కనబడలేదు. ఇంకా సంవత్సరీకాలు జరగనే లేదు. ఆ ఇంట్లో మరో ముఖ్య సంఘటన చోటు చేసుకుంది.

ఒకరోజు – ఇంకా తూరుపు తెల్లారనే లేదు. చీకటిచీకటిగా చలిగా ఉంది. వీధి తలుపుకొట్టిన శబ్దానికి సూరిబాబు గారెళ్లి తలుపు తీశారు. రేగిన జుట్టుతో, కడివెడు దుఃఖంతో ఎడపిల్లాడ్ని చేతిలో పుచ్చుకొని చంటిది భుజం మీద నిద్రపోతుంటే, వసంత గడప దాటి వచ్చి దుఃఖంతో ''బావా!'' అంటూ గొల్లుమంది.

సూరిబాబుగారు కంగారుపడలేదు.

ఏదో చెప్పబోయింది వసంత.

''సరిసరి ఆనక చెబుదువుగానిలే! లోనికి పద'' అన్నారాయన.

ఎడపిల్లాడ్ని దగ్గరకు తీసుకొని పడుకోబెట్టాలని మంచం వేపు అడుగు వేశాడు.

''ఏమిటే పిన్నీ! ఏమయ్యింది'' అంటూ కళ్ళు నులుముకొంటూ జగదాంబ వచ్చింది పక్క గదిలో నుండి. ఆ తరువాత పావనమూర్తీ వచ్చాడు.

''తెల్లారేక చెబుతుందిలెండి!'' అంటూ అక్కడికి సర్దిచెప్పి సూరిబాబు గారు పెరట్లోకి నడిచారు.

సుబ్బలక్ష్మిగారి చెల్లెలే వసంత. వసంతంటే చాలాఇష్టం ఆమెకు. తన తండ్రి దానికి అన్యాయం చేశాడన్న బోలెడు సానుభూతి ఆమె మీద ఉంది. అందువల్ల అప్పచెల్లెళ్ల మధ్య అభిమానం ఇంకా పెరిగిపోయింది. ఇక్కడికి నాలుగుమైళ్ళ దూరం ఉన్న ఊళ్లోని హైస్కూల్‌లో వసంత భర్త రమాపతి క్లర్క్‌గా పనిచేస్తున్నాడు. ఇంతవరకూ బాగానేఉంది. రమాపతికి ఓ కన్ను లేదు. దాని స్థానంలో గాజుకన్ను ఉంది. అంతేకాదు, అతని పక్కన వసంతను నిలబెడితే కాకి ముక్కుకి దొండపండు పెట్టినట్టే. మనిషి కారు నలుపు, చచ్చే చాదస్తం. అయితే అది మరొకరు చేసేంత వరకే – వంటిమీద ఏ మాత్రం శుద్ధి లేని మనిషి. అనుమానపు గొడ్డు. తన చెల్లెలు కాబట్టి ఆ సంసారాన్ని అలా నెట్టుకొస్తోందన్నది సుబ్బలక్ష్మి గారి విశ్వాసం. వసంతకు ఇద్దరుపిల్లలు – పట్నంలో ఉన్న అప్పగార్ని చూడాలంటే రిక్షా కట్టించుకొని టౌనుకి వచ్చేది వసంత. ఇప్పుడు అప్పగారు పోయిం తరువాత పది రోజులకొకమారన్నా టౌన్‌కి వచ్చి ఓ పూట ఉండి వెళ్ళిపోయేది. పిన్ని వచ్చిందంటే, జగదాంబకి తల్లే వచ్చి మంచి చెడ్డలు చెప్తున్నంత ఆనందంగా ఉంది. అయితే....

నెలయ్యింది. రెండు నెలలయ్యింది. ఆరు నెలలయ్యింది. రమాపతి ఈ ఇంటికి రాలేదు. పెళ్ళాం ఎలా ఉంది. పిల్లలెలా ఉన్నారన్న ధ్యాసే కనపడలేదు. ఇలా జరిగిందీ అని వసంతా ఈ ఇంట్లో ఎవరికీ చెప్పలేదు. పిల్లలకు గానీ సూరిబాబుగారికి గానీ అడిగి దాని మనసు బాధ పెట్టడం ఇష్టం లేక పోయింది. అయినా రమాపతి గుణగణాలు ఎవరికి తెలియవు. అప్పటిలో పది, పదిహేను రోజులు అవసరమయితే ఉండేది ఇప్పుడు కొన్ని నెలలుంటోంది. అంతే తేడా! మళ్లీ ఈ ఇంట్లో సుబ్బలక్ష్మి గారు లేని లోటు తీరిపోయింది. పిలుపులూ, పలకరింపులూ, భోజనాలు మామూలయిపోయాయి.

వంటిమీద ఉన్న ఒక్క కట్టుడు చీరతో వచ్చిన వసంత బీరువాలో ఉన్న తన అప్పగారి చీరలన్నీ తనవే అయ్యాయి. వంటా వార్పూలోనూ బావ గారికి సమయానికి మడిగా, వేడిగా భోజనాలు వండి వడ్డించడం తానే చూసుకొంటోంది. రానురానూ ఆ ఇంట్లో ఏదో మార్పు కనిపిస్తోంది. ఆ మార్పు ఏమిటో స్పష్టంగా గమనించిన వాడూ అంతో ఇంతో జ్ఞానమున్న వాడూ ఇంటికి పెద్దవాడయిన పావనమూర్తి ఒక్కడే!

ఓ రోజు తెల్లారగట్ట స్నానం చేసి, అర్చన చేసుకొని బయటకు వెళ్ళాల్సిన పని ఉండి పావనమూర్తి తన గదిదాటి వసారాలోకి వచ్చాడో లేదో అటు చూసేసరికి వసంత పడుకొనే మంచం మీద నుండి సూరిబాబుగారు లేవడం గమనించాడు. ఒక్కక్షణం ఆశ్చర్యపోయి, నిద్రమత్తు వదిలి పోయి పెరట్లోకి నడిచాడు. అయితే అలా వెళ్లాడేగాని బుర్రలో వెయ్యి ఆలోచనలు గిర్రున తిరుగుతోంటే, భుజం మీది తుండును నూతి గట్టు మీద వేసి బట్ట లుతికే బండమీద కూలబడ్డాడు.

సుబ్బలక్ష్మి గారి సంవత్సరీకాలు అయిపోయాయి. వసంత ముఖం చాలా ఆనందంగా వెలిగిపోతోందీ మధ్య. దానికి వికృతమా అన్నట్టు సూరి బాబు గారి ముఖం ఏదో నేరం చేసినవాడిలా ముడుచుకు పోతోంది. కళా విహీనమవుతోంది. పిల్లల మధ్య రాలేక తప్పించుకు తిరుగుతున్నాడు. ఓరోజు సూరిబాబుగారి పూజగదిలోకి చేరి వసంత చాలాసేపు మాట్లాడింది. చివరకు కళ్ళు వత్తుకొంటూ బయటికి వచ్చింది. అంతా గమనించి, గమనించని వాడిలా విస్తరిముందు కూచున్న పావని, వేలితో విస్తరికి ఓ మూల రాస్తున్నాడు.


సూరిబాబుగారు చాలాసేపు పూజ గదిలోనే ఉండిపోయి – మెల్లగా గుమ్మంలోకి వచ్చి మాసినగడ్డాన్ని వేలితో రుద్దుకుంటూ ఎంతోశక్తిని కూడగట్టుకున్న వాడిలా పావనమూర్తి గదివేపు అడుగులు వేశాడు. పావనమూర్తి అన్నం తినకుండా విస్తరిముందు నుంచి లేచి, చేయి కడుక్కుని చొక్కా వేసుకుంటున్నాడు.

''బాబూ పావనీ!'' అన్నాడు సూరిబాబుగారు. పావనమూర్తి చొక్కా లోంచి తలఎత్తి అసహ్యంగా తట్టుకోలేని కోపంతో తండ్రివేపు చూసి గబుక్కున గుమ్మం దగ్గరకొచ్చి వీలయినంత నెమ్మదిగా, కళ్లు పెద్దవిచేస్తూ ''మనిషన్న తరువాత చీమూ నెత్తురూ ఉండాలి – పౌరోహితుడు చేసే పద్ధతి ఇదేనా'' అని విసురుగా తండ్రిని దాటుకొని వీధిలోకి వెళ్ళి పోయాడు.

సూరిబాబుగారి పెద్దరికాన్ని పాతరేసి, చెంప చెళ్లుమనిపించినట్టయ్యింది. దుఃఖం తన్నుకు వస్తోంటే గబుక్కున పూజ గదిలోకి వెళ్లిపోయాడు. చెట్టంత కొడుకు ఎంతమాటన్నాడు. భగవంతుడా నువ్వేనాకు శరణు. గబుక్కున తలుపులు దగ్గరగావేసి అలాగే చేరబడి పోయి రోదించి, రోదించి తననీ పరీక్షకు పెట్టిన పరమాత్మునికి రెండు చేతులూ జోడిస్తూ తాను నిత్యమూ ఆరాధించే విగ్రహాల ముందు కూలబడిపోయాడు. శబ్దం రాకుండా పైమీద తుండును నోటికి అడ్డం పెట్టుకున్నాడు. కళ్లు రెండూ నీటి మడుగులయ్యాయి.

వీధివీధంతా ఈ విషయం గుప్పుమంది. వసంత సూరిబాబుగారి వ్యవహారం అసలు మొత్తం ఆ పేటకే తెలిసిపోయింది. సూరిబాబుగారు బయటకు రాలేక వీధికి ముఖం చూపించలేక పౌరోహిత్యాన్ని పక్కన పెట్టాడు. తన అవసరాలు తీర్చుకుందుకు దేవునిగది వదిలి పెరట్లోకి ఎప్పుడు వెళుతున్నారో ఎవరికీ తెలీడం లేదు. లోకులు పలుకాకులు. ''అంతమంది పిల్లల్ని పెట్టుకొని మళ్లీ మరదలకి కనబోతున్నాడా? వీడి పెద్దరికం కూలా'' అని

మందో మాత్రో వేసుకోండి.. యాంకర్లన్నాకా.. అలా.. ఇలా, ఊకా లేకుండా వాగుతుంటారు. అది చూసి బి.పి తెచ్చుకుంటే ఎలా?!



కొంతమంది అంటే, ''గ్రహచారం కాకపోతే ఏమిటి? సుబ్బమ్మగారా! బహు దొడ్డ మనిషి. ఆవిడ చావుతోనే వచ్చింది, ఆ ఇంటికి శని'' అని ఇంకొందరు అంటే–

''నేనప్పుడే అనుకున్నాను. వసంత ఆ ఇంట్లో అడుగు పెట్టగానే దానికి మొగుడు లేడు, ఈయనకీ పెళ్లాం లేదు. అన్ని శకునాలూ పలికిన బల్లి కుడితి తొట్లో పడ్డమంటే ఇదే'' అని అన్నవారూ ఉన్నారు.

అసలువారి నోటితోనే వినాలంటే అది బయటకు రావడం లేదు. పావన మూర్తిని ఏమన్నా అడిగితే 'మా ప్రారబ్దం' అన్నమాట తప్ప మరోమాట అతనినోటి వెంట రావడం లేదు.

దర్భగడ్డి చాపను మడిచి కొంచెం ఎత్తుగా తలకింద దిండులా ఉంచి, పసుపుకుంకుమ అక్షతలు, వాడిన పువ్వులతో నిండిన రకరకాల విగ్రహాల వంక కళ్ళనీళ్ళతో చూస్తున్నాడు సూరిబాబు. అగరొత్తులు వెలిగించాడేమో పూజ గదంతా పరిమళంగా ఉంది. ''నిత్యమూ నిన్ను ఆరాధిస్తున్నాననే, నిగ్రహశక్తీ, ధవ్యంత జ్ఞానమూ నాకెందుకు ప్రసాదించ లేదు తండ్రీ – నా బ్రతుకుకి కింకర్తవ్యమేమిటి?'' పదేపదే మనసులో అదేమాట ఘోషి స్తోంది. ఎడమచేతితో జవాబు ఇవ్వని, ఇవ్వలేని ప్రతిమల వంక చూస్తూ, ఆ ప్రతిమల పాదాలు తాకుతూ పిచ్చిగా అనుకుంటున్నాడు – సరిగ్గా అదే సమయంలో తలుపు తట్టిన చప్పుడయ్యింది.

''నాన్నా భోజనం వేళయ్యింది. భోజనం తెచ్చాను – తలుపు తియ్యండి'' జగదాంబ బయట నుండి పిలుస్తోంది.

''నా కెందుకు భోజనం'' – అని మనస్సులోనే అనుకుని నిరాసక్తంగా లేచి తలుపు రెక్క తెరిచాడు. పళ్లెంలో భోజనం కూరలు – నేతిగిన్నె, మంచి నీళ్ల గ్లాసూ ఓ వారగా, జాగ్రత్తగా పెట్టింది జగదాంబ.

తలుపు మూశారు సూరిబాబుగారు.

కంచంవేపు – అన్నంవైపు చాలాసేపు చూశాడు. అలాచూస్తోంటే అత నిలో ఏదో మెరుపులాంటి ఆలోచన వచ్చింది. రెండుచేతులు అప్రయ త్నంగా జోడించి, కళ్ళు మూసుకొని, ''అన్నం పరబ్రహ్మ స్వరూపమా – జీవశక్తి ఇలలో ప్రాణాధారం!'' ఆ అన్నాన్ని సంతోషంగా మొత్తం తినే శాడు. మనసూ శరీరమూ ఆనందమయ్యింది ఆరోజు. ఆ తరువాత చాంద్రాయణ వ్రతం అవలంబించడం – విస్తరిలో అన్నం పిడతలు దిన దినమూ తరిగిపో వడమూ – పదహారో రోజు చివరిరెండు మెతుకులూ నోట్లోకి వెళ్లడం – ఆ వెనక నిరాహారం – శరీరంలో శక్తి సన్నగిల్లడం – మరో రెండు నెలల్లో అతడు శాశ్వతంగా ఈ లోకాన్ని వదలడం జరిగి పోయింది.

ఆ ఇంట్లో సూరిబాబు గారి అన్ని కర్మకాండలూ ముగిశాయి. పిల్లలు తప్ప, ఎవరూ, ఎవరితోనూ మాట్లాడ్డం లేదు. ఒక్క జగదాంబ తప్ప.

వసంతకు ఆడపిల్ల పుట్టింది.

ఒకరోజు నూతిగట్టు మీద స్నానం చేసి – ప్రత్యక్షదైవం సూర్యభగవాను నికి నమస్కరించి, ముమ్మారు తర్పణ విడిచి నమస్కారం చేసుకొని, తడి తుండును దండెం మీదవేసి పొడి పంచను మొలకు చుట్టుకుని, మరో పొడి తుండును భుజాల చుట్టూ తిప్పుకొని పెరటి మెట్లెక్కి వసరాలోకి రాబోతు న్నాడు పావనమూర్తి.

వస్తున్న పావనమూర్తి చేతిలో పిన్నుతో కుట్టిన కాయితాల పొత్తిని అతని చేతిలో పెడుతూ ''చదువు'' అని చెప్పి చటుక్కున వంటగదిలోకి వెళ్ళి పోయింది వసంత.

చదివాడు. చదివి ఆ కాయితాలు బల్లమీద పెడుతూ ఏదోలా అయి పోయాడు – కళ్లలో నీళ్లు గిర్రునతిరిగాయి. చాలాసేపు కిటికీలోంచి కనిపి స్తున్న చెట్లవంకా, ఆకాశం వంకా చూస్తూ గడిపాడు. చాలాసేపు అయ్యింత రువాత ధైర్యం తెచ్చుకున్నవాడిలా కళ్లు తుండుతో తుడుచు కొని, ఆ కాయి తాల్ని పదిలంగా గోడకున్న, అద్దం వెనక పెట్టాడు.

''ఈ ఇల్లు వసంత పేర్న తన తండ్రి రాశాడన్న మాట. ఆరోజు తన తండ్రి చెప్పబోయిన విషయం ఇదే అయ్యింటుంది. కానీ ఆ రోజు తను మరోలా స్పందించాడు''.

గోడకు చేరబెట్టిన సైకిలు తీసుకొని బయటకు వెళ్లాడు. వసంత కిటికీ లోంచి అంతా గమనిస్తోనే ఉంది. చెల్లెళ్లనీ, తమ్ముళ్లనీ, సామాన్లనీ తీసు కొని మరో స్వంత ఇంటికి మారిపోయాడు పావని వారం రోజుల తర్వాత.

పాత చీర నేలమీద పరచి చంటిదాన్ని పడుకోబెట్టింది వసంత. పిల్లలు దూరంగా ఆడుకొంటున్నారు. పావ నమూర్తి ఇంటి కాయితాలను ఆ పాత చీర మీద ఓ మూల వసంతకి కనపడేట్టు పెట్టి బయటకు నడి చాడు.

వసంత నవ్వుకుంది తనలో తనే.

తనూ చేసింది తప్పేం కాదు, తనకే ఆధారమూ లేదు.

భర్త విడిచినదాయె, పైగా గర్భ వతి.

బావముందు కన్నీరు పెట్టు కుంటే దయతో ఈ మార్గం చూపిం చాడు. కాయితాలు చూపించిందే గాని ఖాళీ చెయ్యమనలేదుగా – పావని పౌరుషానికి పోతే తనదా తప్పు? సమర్థించుకుంది వసంత –

ఆ కాయితాల్ని జాగ్రత్త చేసింది.

కాలం త్వరగానే జారిపోతోంది. తనో రెండు గదుల్లోకి సర్దుకొని మిగి లిన ఇల్లు అద్దెకిచ్చింది. చంటిది పాకుతోంది. దానికి పాలు పడదామని పాల గిన్నె వేడి చేస్తోంటే వీధి గేటు శబ్దమయ్యింది. అద్దెకున్న వారి పిల్లలు తెరిచే రేమో అనుకుంది మొదట–

''అటా!'' అన్న గొంతుక వినపడింది – అది రమాపతి గొంతులా ఉంది – రమాపతా! అని అనుకొనేంతలో రమాపతి గుమ్మంలోకే వచ్చాడు. పాలు స్టౌమీద నుండి దింపుతూ పూర్తిగా తల ఎత్తకుండా కనుకొలకుల్లో నుండి కాళ్ల వైపు చూసింది. అవి రమాపతి కాళ్లే!

గుమ్మం దగ్గరే – తలుపు రెక్కను ఆనుకొని రమాపతి నిలబడి పోయాడు. వసంత అటు చూడలేదు. చిన్నగా దగ్గాడు. అప్పుడే చూసినట్లు తల ఎత్తి చూసింది.

ముఖంలోకి ఏ భావమూ రానివ్వలేదు. తిరిగి తన పనిలోకి నిమగ్న



## హన్సిక పోయే... తమన్న వచ్చే....

కోలీవుడ్‌ను ఓ ఊపు ఊపుతున్న తమన్నా తాజాగా అల్లు అర్జున్ సరసన నటించేందుకు అంగీకరించినట్లు సమాచారం. అల్లు అర్జున్ హీరోగా రూపొందనున్న 'బద్రీనాథ్' చిత్రంలో తొలుత హన్సికను ఎంపికచేశాడు ఆ సినిమా దర్శకుడు వివి వినాయక్. అయితే హన్సిక ఎక్కువ రెమ్యునరేషన్ డిమాండ్ చేయడంతో పాటు, డేట్ల విషయంలో కూడా ఇబ్బందులు పెడు తుండడంతో, ఇక లాభం లేదనుకొని వినాయక్ తమన్నాను కలిశాడు. తమి ళంలో ఎంత బిజీగా ఉన్నా, అల్లు అర్జున్ సినిమా అనగానే తమన్నా ఓకే చెప్పిందట! అంతే కాకుండా రెమ్యునరేషన్, డేట్ల విషయంలో కూడా ఉదా రంగా వ్యవహరించినట్లు సమాచారం! దాంతో తన సినిమాలో హన్సికను తప్పించి, తమన్నాను వినాయక్ ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా హన్సిక తన పద్ధతి మార్చుకోకుండా ఈ విధంగా 'బెట్టు' చేస్తే భవిష్యత్తులో ఆమెకు సినిమాలే కరవవుతాయని సినీ వర్గాలు అంటున్నాయి.

మయిపోయింది. రమాపతి వళ్లు మండిపోయింది. 'ఎంత కావరం!' అనుకు న్నాడు. అయినా తన రాకను లోకువ చేస్తోందా?

''అయినింటి ఆడది - చేయవలసిన పనేనా ఇది - పైగా బ్రాహ్మణపు పుట్టుక పుట్టి!!''

వసంత చాలాసేపు సమాధానం ఇవ్వలేదు.

చంటిదాని బుగ్గలు తుడుస్తూ సర్రున తలెత్తి అంది. ''ఇది నీకూ వర్తి స్తుంది.''

''ఏమిటీ?''

''ఏం వివరంగా చెప్పాలా? నేను తెలిసి ఏ తప్పూ చెయ్యలేదు''.

''చెయ్యకపోవడమేమిటి? ఎదురుగా కనిపిస్తోంటే''.

''ఈ ప్రశ్న వెయ్యడానికా ఇన్నాళ్ళూ పట్టిందీ? నామీద లేనిపోని నిందలు మోపి - ఏ మాత్రం కనికరం లేకుండా రోడ్డుమీదకు - ఆ చలిలో - చీకటి లోకి ఈ చంటి పిల్లలతో గెంటినవాడివి - ఇన్నాళ్లకు గుర్తొచ్చానా అని అడుగుతున్నాను.''

''గుర్తు రావడమేమిటి, చావవలసింది''.

''ఎందుకు చావాలి - నోరులేని పసివాళ్లని ఈ లోకం తీసుకువచ్చిన నేను - చస్తే అర్థమేముంది - అది పిరికివాళ్లు చేసే పని - అక్కర్లేని వస్తువు - అది మనిషైనా మరోటి అయినా బయటకు తోసినప్పుడు - దాన్ని మరొకరు ఏరుకుంటారు - ఇక దాని విషయం నీకనవసరం''

''ఏమిటీ?''

''అదే చెబుతున్నాను - నీవెందుకు వచ్చావో నాకు తెలీదు - తెలుసుకోవాలన్న ఆసక్తీలేదు. తెలిసినా, తెలియకపోయినా నేను ఏ తప్పూ చెయ్యలేదు. నీవు గెంటిన తరువాతే నాకు నా శరీరంపై హక్కు ఉందనిపించింది - దాన్ని నేను సద్వినియోగం చేసుకున్నాను - నా బావగారు మంచివారు. మనసా - వాచా అతనికి సేవ చేశాను. కానీ పిరికి వాడు''.

''భ్రష్టత్వమంటే ఇదే!''

''తప్పు - ఏదన్నా మనం చూసేచూపు బట్టీ ఉంటుంది. నన్ను అభిమానించీ, ప్రేమించినా నా బావకు ఈ చంటిదాన్ని కన్నానంటే అది భగవంతుడు నాకిచ్చిన వరం''.

రమాపతి పళ్లు పటపటలాడించాడు.

''ఈ ఇల్లు నాది, నా బావ నాకిచ్చాడు - ఇందాకే చెప్పాను. నీవెందుకు వచ్చావో తెలీదు. అన్నీ తెలిసే వచ్చావు''.

ఇక వెళ్లమన్నట్టుంది వసంత గొంతు. నా బ్రతుకేదో నేను బ్రతక గలనన్నట్టుంది.

చంటిదాన్ని నిద్రపుచ్చి - వంట పని మొదలెట్టింది. రమాపతి వీధివైపు వెళ్లాడు. అప్పటివరకూ దూరదూరంగా తిరుగుతూ తనవైపే చూస్తున్న పెద్ద పిల్లాడివైపు చేతులు చాచాడు. వాడు ఆనందంగా చేతుల్లోకి వచ్చాడు.

వసంత కిటికీలోంచి చూసి నిట్టూర్చింది.

***

ప్రస్తుత విషయానికొస్తే -

నడవాలో చెప్పులు విడుస్తోంటే హాల్లోంచి పావనిగొంతు వినపడింది. పావనమూర్తి వచ్చాడన్న మాట.

కుర్చీలో కూచుని ఉన్నాడు. చేతిలో శుభ లేఖలున్నాయి.

మా అమ్మతో మాట్లాడుతున్నాడు. ''మనిషన్న తరువాత బలహీనతలుంటాయి. అయితే ఇవతలి వ్యక్తుల్లో ప్రేమ, దయాగుణం, క్షమా గుణం లేకపోతే ఎలా?''

పావనమూర్తి కళ్లు వత్తుకున్నాడు.

''ప్రారబ్ధం అంటే ఇదేనేమోనమ్మా! మా నాన్న ధర్మరాజు. మా అమ్మ కాలం చెయ్యడమే మాకు కష్టకాలం మొదలయ్యింది''.

''తప్పదు పావనీ, అంతా విధి''.

''మా పెద్ద చెల్లికి పెళ్లిచేస్తే - కొంత బాధ్యత తీరుతుంది. మీరు రావాలి''


''ఎంతమాట - అంతకుముందు మా ఇంట్లోని కార్యక్రమాలకు రెండు సార్లు కబురు పంపాను - మీరు రాలేదు''

''ఏం ముఖం పెట్టుకురానమ్మా''.

''వాదంతా నీ మీద వేసుకుంటున్నావ్! మీ పిన్నీ, బాబాయి కలిసే ఉంటున్నట్టు విన్నాను. కాలం మారుతుంది - మార్పు సహజం'' మా అమ్మ అంది.

పావని శెలవు తీసుకుని వెళ్లిపోయాడు.

*



## లిప్ కిస్‌కు రెడీ....

టాలీవుడ్, కోలీవుడ్‌లను ఓ ఊపు ఊపి, ఇప్పుడు బాలీవుడ్‌లో కూడా తన హవా చాటుకుంటున్న త్రిష నటన పరంగా ఏం చేయడానికైనా సిద్ధమే అంటోంది. ''ఇక ముందు లిప్‌కిస్‌లంటే వెనుకంజ వేయను. ఇప్పటి వరకూ లిప్‌కిస్‌లంటే కొద్దిగా జంకేదాన్ని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇన్ని సంవత్సరాల నా నట జీవితంలో ఇటీవల ఓ తమిళ సినిమా(విన్నైతాండి పరువాయి)కి వచ్చినంత రెస్పాన్స్ మరే చిత్రానికీ రాలేదు'' అని త్రిష అంటోంది. ఆ సినిమా ముచ్చట్లతో పాటు, త్రిష మనసులోని మాట!

***బాలీవుడ్ ఎలా ఉంది:*** చాలా బాగుంది. అవకాశాలు ఎక్కువగానే వస్తున్నాయి. కానీ, వచ్చినవన్నింటినీ అంగీకరించడం లేదు. ఆచితూచి అడుగేస్తున్నాను.

***దక్షిణాదిని మరిచిపోతారా?:*** అందరూ అదే అడుగుతున్నారు. ఉత్తరాదికి వెళ్ళినంత మాత్రాన దక్షిణాదిని ఎలా మరిచిపోతాను? ఉత్తరాదిన, దక్షిణాదిన సినిమాలు సమానంగా చేస్తున్నాను.

***'విన్నైతాండి పరువాయి' గురించి:*** అంత మంచి రొమాంటిక్ ఫిల్మ్ ఇన్ని సంవత్సరాల నా కెరీర్‌లో ఎప్పుడూ లభించలేదు. దాన్నే తెలుగులో నాగచైతన్య, సమంత జంటగా నటించిన 'ఏ మాయ చేసావే'గా తీసారు. తమిళంలో ఎంత పెద్ద హిట్ అయ్యిందో, తెలుగులో కూడా అంత పెద్ద హిట్ ఆ సినిమా.

***లిప్ కిస్‌ల మీద మీ అభిప్రాయం:*** సన్నివేశానికి అనుగుణంగా లిప్‌కిస్‌లుంటే నాకెలాంటి అభ్యంతరం లేదు. 'విన్నైతాండి' అద్భుతమైన రొమాంటిక్ ఫిల్మ్. ఇంత వరకూ అలాంటి సినిమా చేయలేదు. దాన్ని ప్రేక్షకులు చాలా బాగా రిసీవ్ చేసుకొన్నారు. భవిష్యత్తులో అలాంటి సినిమాలు చేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదు.